**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ.28-04-2018.**

# ఐ.టి ఇనీషియేటివ్‌పై పోలీస్ అధికారులకు అవగాహనా కార్యక్రమాలు

విజయవాడ నగరంలో ప్రజలకు పోలీస్ శాఖ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని సత్వర మరియు మెరుగైన సేవలు అందించిడానికి వివిధ సాంకేతికి పరిజ్ఞానాలను రూపోందించుకోవడం జరిగింది.

సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అనగా ఈ-రక్షక్, ఈ-బీట్ వ్యవస్థల ద్వారా పోలీస్ శాఖ నేరస్తుల కదలికలపై నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఇదే తరహా వ్యవస్థ ద్వారా ఆంధ్రప్రదేశ్ అంతటా నేరస్థుల కదలికలను త్వరిత గతిన పసిగట్టవచ్చు.

సీసీ టివి కెమేరాలు ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్, ఫేస్ రికగ్నైజేషన్ సిస్టం, వివిధ రకాల ఎనల్‌టిక్స్ మరియు ఇతర ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని నేరాలను అదుపుచేసి, సంఘువ్యతిరేక శక్తులు, నేరస్థులపై ఉక్కుపాదం మోపి, నేర రహిత మరియు శాంతియుత వాతావరణంలో జీవించేందుకు వివిధ చర్యలన తీసుకోవడం జరుగుతుంది. ఇటువంటి సాంకేతిక పరిజ్ఞానం ద్వారా సేకరించిన ఆధారాలు నేరనిరూపణలో తిరుగులేని సాక్ష్యాలుగా ఉండి, నేరస్థులు తప్పించుకోకుండా ఉపయోగపడతాయి. అంతేకాకుండా నేరస్థులకు ఆశ్రయం కల్పించే శక్తులకు కూడా నియంత్రించడం జరుగుతుంది.

వివిధ సాంకేతిక పరిజ్ఞానం పై నగరంలోని పోలీస్ అధికారులను పూర్తి అవగాహన కల్పించి ప్రజలకు వివిద రకాలైన సేవలను సమర్ధవంతంగా మరియు త్వరిత గతిన అంధించేందుకు విజయవాడ బందర్‌రోడ్డులో గల పోలీస్ కమాండ్ కంట్రోల్ నందు అవగాహనా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది. ఈ రోజు ది. 28.04.2018వ తేదిన విజయవాడ నగర జాయిట్ పోలీస్ కమీషనర్ శ్రీ టి.కాంతి రాణా ఐపిఎస్ విచ్చేయడం జరిగింది.

-- xx --